31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 11 ఫిబ్రవరి 2026 పేజీలు : 8



### ఏనాడు అధికార
## దుర్వినియోగం చేయలేదు

- అధికారం ఎవ్వరిని ఇబ్బంది పెట్టలేదు..
- చట్టానికి లోబడి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాం..
- బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అనేకసార్లు అధికార దుర్వినియోగం
- ధర్మపురి అభివృద్ధే మా ప్రధాన ఏజెండా
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు ప్రతినిధి, ధర్మపురి, ఫిబ్రవరి 10:** అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఏనాడు అధికార దుర్వినియోగం కు పాల్పడలేదని ధర్మపురిలో ఒక్కరినీ ఇబ్బంది పెట్టిన చరిత్ర తమకు లేదని, గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మాత్రం ప్రజలు, అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా గొప్పదని అంబేద్కర్ వారసులుగా ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఏనాటి అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని మంత్రి అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడింది నిజం కాదా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో వెల్గటూరు, ధర్మపురి మండలాల్లో ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఎలా అణిచివేశారో అందరికీ తెలుసని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలపై అనేక -2లో

### స్వేచ్ఛగా ఓటు హక్కు
## వినియోగించుకోవాలి



- అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు
- అన్ని ఏర్పాట్లు పూర్తి ఇంచార్జి కలెక్టర్, ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 :** ము న్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేముల వాడ మున్సిపల్ పరిధిలోని ఓట ర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు విని యోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల -2లో




## నేడే మునిసిపల్ ఎన్నికల
# పోలింగ్

- జిల్లాలో 5 మున్సిపాలిటీలు 136 వార్డులు
- జిల్లా వ్యాప్తంగా 379 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 2,31,627 మంది ఓటర్లు
- ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల పటిష్ట బందోబస్తు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 10:** జగిత్యాల జిల్లా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రిని వెంట తీసుకెళ్లి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

**జిల్లాలో 5 మున్సిపాలిటీలు...136 వార్డులు..**

జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలు జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ ల్లో ఎన్నికలు జరగనుండగా, ఐదు మున్సిపాలిటీల్లో -2లో

## నేడే మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

**మొదటి పేజీ తరువాయి....**మొత్తం 136 వార్డులు ఉన్నాయి. జగిత్యాలలో 50 వార్డులకు 149 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, కోరుట్లలో 33 వార్డులకు 102 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెట్పల్లిలో 26 వార్డులకు 75 పోలింగ్ కేంద్రాలను, ధర్మపురిలో 15 వార్డులకు 29 పోలింగ్ కేంద్రాలను, రాయికల్లో 12 వార్డులకు 24 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లాలో 1,19,797 మంది మహిళ ఓటర్లు, 1,11,805 పురుష ఓటర్లు, 25 మంది ట్రాన్స్ జెండర్లు ఉండగా, మొత్తం 2,31,627 ఓటర్లు నేడు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**జిల్లా వ్యాప్తంగా పోలీసుల పటిష్ట బందోబస్తు...**

జగిత్యాల జిల్లాలో ఎన్నికలు జరగనున్న జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 900 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ముగిసే వరకు బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరు గుమ్మిగూడవద్దని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. కాగా 4 గురు డీఎస్పీలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 11 మంది సిఐలతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, అలాగే ఎస్ఐల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## ప్రభుత్వం నేరుగా వేతనాలు చెల్లించాలి

సిద్దిపేట ఫిబ్రవరి 10 (చురకలు): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభు త్వం నేరుగా వేతనాలు అందిం చాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఏకలవ్య భవనంలో మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రా క్టు ఉద్యోగులకు ప్రభుత్వం నేరుగా కాకుండా ఏజెన్సీల ద్వారా వేతనాలు అందించడంతో తీవ్రం గా నష్టపోతున్నారు అన్నారు. అం తేకాకుండా ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సానిటేషన్, పేషంట్ కేర్ విభా గంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రూ. 20వేల రూపాయలకు తగ్గకుండా వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్లాబ్ సిస్టమ్ తొలగించి క్యాడర్ బేసిక్ వేతనం ఇవ్వాలన్నారు. సంవత్సరాలనుండి పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతం నియామకమైన ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఒకే రకమైన వేతనం కాకుండా సంవత్సరానికి 10 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాల న్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా పోరా టం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీయొద్దీన్, అసోసియేట్ అధ్య క్షులు ఐతీ శాంతి కుమార్, స్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఏనాడు అధికార దుర్వినియోగం చేయలేదు

**మొదటి పేజీ తరువాయి....**మందిపై అక్రమ కేసులు నమోదు చేయించిన చరిత్ర కొప్పుల ఈశ్వర్ చరిత్ర అని మంత్రి అన్నారు. భారత దేశం ప్రజాస్వామ్య దేశం అయినప్పటికీ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు కనీసం సోషల్ మీడియాలోనై భావ వ్యక్తికరణ చేసే పరిస్థితి లేదని మంత్రి పేర్కొన్నారు.

**ఏనాడు ముఖ్యమంత్రి ముందు మాట్లాడని వ్యక్తి కొప్పుల..**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ ఏనాడు ధర్మపురి పట్టణ ప్రజల సమస్యలపై నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు మాట్లాడి నిధులు తీసుకువచ్చే దమ్ములేని వ్యక్తి అని అన్నారు. యాదాద్రిని అభివృద్ధి చేసినప్పటి ధర్మపురిని కేసీఆర్ పట్టించుకొని సమయంలో ఎందుకు ముఖ్యమంత్రిని నిధుల కోసం ప్రశ్నించలేదని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ముఖ్యమంత్రితో మాట్లాడి ధర్మపురిలోని నైట్ కాలేజీ తిరిగి ప్రారంభించామని మంత్రి గుర్తు చేశారు.

నైట్ కాలేజీతో పాటు అనేక అనేక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి నిధులు సాధించానని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మపురి అభివృద్ధి విషయంలో సీఎం తనకు పూర్తి మద్దతు ఇచ్చారని, "ఏమి కావాలన్నా నేను ఉన్నాను" అని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

మున్సిపాల్ ఎన్నికల తరువాత సిరిసిల్ల వస్తా......

రాష్ట్ర ముఖ్యమంత్రిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ మండి పడ్డారు. ప్రజాస్వామ్య పద్దతిలో గెలిచిన ముఖ్యమంత్రిపై కేటీఆర్ ఇలాంటి వాఖ్యాలు చేయడం సరియైనది కాదని మంత్రి అన్నారు. తాము మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తాను ఏనాడు మాట్లాడలేదని మంత్రి అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో భార్య భర్తల ఫోన్ విన్న కేటీఆర్ కాంగ్రెస్ నేతలపై మాట్లాడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. మున్సిపాల్ ఎన్నికల ఫలితాల తరువాత సిరిసిల్లకు వస్తానని మంత్రి అడ్లూరి అన్నారు. తాను మాట తప్పనని గతంలో సిద్దిపేట వస్తానని వచ్చానని ఇప్పుడు తప్పకుండ సిరిసిల్ల వస్తానని మంత్రి తెలిపారు. వ్యక్తిగత విమర్శలకు తాను దిగదలుచుకోలేదని, నిజాలు చెప్పడం మొదలుపెడితే ఎదురుపక్షానికి ఇబ్బందిగా మారుతుందని వ్యాఖ్యానించారు.

పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.....

గత పదేళ్లలో పాలన చేసినవారు ఒక్క కొత్త రేషన్ కార్డు అయినా ఇచ్చారా అని ప్రశ్నించిన మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 700 కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, జీవన భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే డిగ్రీ కళాశాల, ఐటీఐ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గోదావరి నుంచి కలుషిత నీరు నేరుగా ప్రవహించకుండా రూ.24 కోట్లతో శుద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి ఇటీవలే శంకుస్థాపన చేశామని, త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే ఐటీఐ, రెవెన్యూ డివిజన్, పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

విద్యుత్, గృహాలు, రుణమాఫీ అన్నింటిలోనూ కాంగ్రెస్ ముద్ర.....

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద 2,783 కుటుంబాలకు రూ.8 లక్షల మేర బిల్లు మాఫీ చేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.7 కోట్ల వ్యయంతో అనేక కుటుంబాలకు గృహాలు అందించామని వెల్లడించారు. రుణమాఫీ కింద 542 కుటుంబాలకు రూ.4 కోట్ల ప్రయోజనం కల్పించామని పేర్కొన్నారు. టిఎఫ్ఐడి ద్వారా ఆరు మున్సిపాలిటీల్లో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నూరు, దళిత, పద్మశాలి వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు.

కాళేశ్వరం పేరుతో ఖజానా దోపిడీ....

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక ప్రగతిని గాడిలో పెట్టి ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారంటీలను రానున్న రోజుల్లో అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంగించలేదు..

అధికారాన్ని అడ్డం పెట్టుకొని తాను ఎన్నికల ప్రవర్తన నియామవళిని ఎక్కడ ఉల్లంగించలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ధర్మపురిలో జరిగిన కార్యక్రమానికి బ్రాహ్మణులు ఆహ్వానిస్తే వెళ్లానని అసమయంలో కొందరు వీడియోలు తీసి తప్పుడు ప్రచారం చేశారని మంత్రి అన్నారు. మున్సిపాల్ ఎన్నికల్లో ఓటమి ముందే పసిగట్టిన బీఆర్ఎస్ పార్టీ బురద జల్లే ప్రయత్నం చేస్తుందని మంత్రి అడ్లూరి అన్నారు. తాను ఉపయోగిస్తున్న వాహనానికి ప్రతి కిలో మీటర్కు రూ. 61 చెల్లిస్తున్నానని, ఇటీవల మేడారంలో జరిగిన సంఘటన నేపథ్యంలోనే పోలీసులు భద్రత పరమైన చర్యలు తీసుకున్నారమని మంత్రి పేర్కొన్నారు.

మౌలిక సదుపాయాలు మా లక్ష్యం.....

రోడ్లు, బైపాస్ రోడ్డు, ఎస్సీబీసీ స్టడీ సర్కిళ్లు, దివ్యాంగుల హాస్టల్, కళాశాలలు ఇవన్నీ ప్రజల అవసరాల కోసమే చేస్తున్నామని చెప్పారు. "నేను ప్రజల రుణం తీర్చుకుంటాను" అని స్పష్టం చేశారు. గత పదేళ్లలో లక్ష్మీనరసింహాస్వామి ఆలయ అభివృద్ధికి కనీసం 25 శాతం పని కూడా జరగలేదని విమర్శించారు. 2027లో గోదావరి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించేందుకు భారీ నిధులు తీసుకొస్తామని, ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రముగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

సాగునీరు కోసం సీఎం వరకు వెళ్లా....

ఆరేపల్లి నుంచి రాజారాం వరకు పంటలు ఎండిపోతున్న పరిస్థితిని చూసి సీఎం గారిని, ఇరిగేషన్ మంత్రిని బ్రతిమలాడి సాగునీరు అందించామని తెలిపారు. దొరగారైన కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్ తమ నియోజకవర్గాల్లో ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నారని, కానీ ధర్మపురిని మాత్రం నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. బురద జల్లే రాజకీయాలు చేయడం సరికాదని, లక్ష్మీనరసింహాస్వామి అన్నీ చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. జెడ్పీ చైర్మన్ గా ఉన్నప్పటి నుంచి ఏలాంటి లాభం ఆశించకుండా ప్రజల కోసం పనిచేశానన్నారు.

చేతి గుర్తుకు ఓటు వేయండి..

ధర్మపురి మున్సిపాలిటీలోని 15 వార్డుల అక్కచెల్లెళ్లందరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. సేవ చేసే కౌన్సిలర్లు కావాలంటే కాంగ్రెస్కే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో ధర్మపురి సంపూర్ణ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ధర్మపురి మున్సిపాలిటిని అప్పగించాలని ఓటర్లకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్,గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంఘనబట్ల దినేష్,వేముల సుభాష్, శైలేందర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఇందారపు రామన్న, చిలుముల లక్ష్మణ్, సంగి ఆనంద్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛగా ఓటు హక్కు

# వినియోగించుకోవాలి

గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకువిధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల, వేములవాడ సినారె కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియమకం చేశామని వెల్లడించారు.

ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్పిఆ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(=+×) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజెబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్వర్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వర్లును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 10:** మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ గొండ రాజేందర్ తో కలిసి మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని మహిళలు సాధికారతను దృష్టిలో ఉంచుకొని మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, నాయకులు వంజరి మల్లేశం, మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మల్లయ్య, చర్ల సతీష్, మహేందర్, బొడ మల్లేష్, లింగన్న, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎండపల్లి గ్రామ సరిహద్దులు తెలుపాలని వినతి



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 10 :** ఎండపల్లి గ్రామ సరిహద్దులను స్పష్టంగా తెలుపాలని కోరుతూ మండల బీజేపీ నాయకులు స్థానిక తహసీల్దార్ అనిల్ కుమార్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండలానికి అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనువైన స్థలాల గుర్తింపు కోసం గ్రామ సరిహద్దుల స్పష్టత అవసరమని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, మండల స్థాయి భవనాలు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలంటే గ్రామ హద్దులు ఖచ్చితంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని వారు తహసీల్దార్ అనిల్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు శ్రీనివాస చారి, మామిడిపల్లి రమేష్, వోజ్జల నాగరాజు, మంచికట్ల మహేందర్, సామల రవి, దాసరి మల్లేష్ యాదవ్, తబల హరీష్, బైకని రాజ్ కుమార్ యాదవ్, ఇప్ప రాజేషం, రేగుంట అంజయ్య, దేవి సంతోష్ కుమార్ తదితర పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నర్సింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, బీర్పూర్, ఫిబ్రవరి 10:** బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయ హుండీని మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. హుండీల్లో రూ.14,43,226 నగదు, 17 గ్రాముల మిశ్రమ బంగారం, 1కిలో 400 గ్రాముల మిశ్రమ వెండి, 12 విదేశీ కరెన్సీ వచ్చినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో జిల్లా పరిశీలకులు ఎం.రాజమౌళి, దేవస్థాన రెనవేషన్ కమిటి చైర్మన్ సిహెచ్.శ్రీనివాస్, సభ్యులు సత్యనారాయణ, రమేష్, మల్లేశం, సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, కెడిసిసి మాజీ జిల్లా సభ్యులు ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపిపి మసర్తి రమేష్, మాజీ సర్పంచ్ గర్షకుర్తి శిల్ప రమేష్, పోలీసు సిబ్బంది అశోక్, శేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, ఆలయ అర్చకులు వోద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్, చిన్న సంతోష్ కుమార్, తిరుమల సేవ గ్రూప్ కరీంనగర్ సభ్యులు, తుంగూరు బీర్పూర్ సేవా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**-ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్డాడే కాళీచరణ్ సుదామారావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల/రాయికల్, ఫిబ్రవరి 10 :** మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్డాడే కాళీచరణ్ సుదామారావు అన్నారు. నేడు జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల, రాయికల్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్డాడే కాళీచరణ్ సుదామారావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ తో కలిసి పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి -పంపిణీ ప్రక్రియతో పాటు అక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి తీసుకవెళ్తున్న అధికారులతో, ఉద్యోగులతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలని, ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా, అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్డాడే కాళీచరణ్ సుదామారావు పోలింగ్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్లు గౌతమ్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివో తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 10:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ధర్మపురి కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ వారితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామాగ్రిని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామాగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనల కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్ మధు సూదన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకా.. కార్డు తీసుకెళ్లాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 10 :** నేడు 11 ఫిబ్రవరి బుధవారం జరుగ నున్న మున్సిపాలిటీ పోలింగ్ లో ఓటు వేసేందుకు ఓటర్లు చూపాల్సిన గుర్తింపు కార్డుల పై అవగాహన కోసం తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వివరించారు. ఓటింగ్ కు వెళ్లే ముందు ఫోటో ఓటర్ చిట్టీతో పాటు ఓటర్ ఐడి కార్డు లేదా ఎన్నికల కమిషన్ సూచించిన ఏదయినా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి. × అనుమతించేవి కార్డులు ఇవే... ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సెక్టార్ సంస్థలు, స్థానిక సంస్థలు ఫోటోతో జారీ చేసిన గుర్తింపు కార్డులు, తపాల శాఖ, పబ్లిక్ సెక్టర్ బ్యాంకు జారీ చేసిన ఫోటో తో కూడిన పాస్ పుస్తకాలు, ఆదాయపు పన్ను గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన పింఛన్ కార్డులు, వికలాంగుల ధ్రువీకరణ పత్రం, ఫోటోతో కూడిన లోక సభ, రాజ్యసభ సభ్యుల గుర్తింపు కార్డులు, ఫోటో తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకం, ఉపాధి హామీ జాబ్ కార్డులు. ఫోటోతో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సర్టిఫికెట్, ఫోటోతో కూడిన స్వాతంత్ర్య సమర యోధుల గుర్తింపు కార్డు, లేబర్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్సు కార్డులను తీసుకెళ్లి ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చు.

## ఎమ్మెల్సీ రమణకు ఆహ్వానం




**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 10 :** జగిత్యాల మండలం హబ్సీపూర్ గ్రామం శ్రీ నాగముని లింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా 13వ తేదీ నుండి 16 వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి మహోత్సవ జాతర మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మంగళవారం కమిటీ సభ్యులు కలిసి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్,రమణను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఎమ్మెల్సీ ఎల్.రమణకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు దావ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం




**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 10:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ ఎల్లమ్మ ఆలయ సమీపంలో మంగళవారం సాయంత్రం పిల్లలకు ప్రమాదం తృటిలో తప్పింది. మెట్ పల్లి విజయ సాయి హై స్కూల్ నుంచి 36 మంది విద్యార్థులను తీసుకొని వస్తున్న స్కూల్ బస్సు మల్లాపూర్ మండలం ఓబులపూర్ గ్రామ శివారు వచ్చే వరకు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం తప్పించబోయే ప్రయత్నంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ క్రమంలో బస్సులో ప్రయాణం చేస్తున్న కొత్త ధాం రాజ్ పల్లి గ్రామానికి చెందిన హనీష్ 2వ తరగతి విద్యార్థికి గాయాలు కాగా వెంటనే స్పందించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా మెట్‌పల్లి లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా పిల్లలకు తృటిలో ప్రమాదం తప్పడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## మంత్రి అడ్లూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 10 :** ధర్మపురి పట్టణంలోని 10వ వార్డుకు చెందిన మైనార్టీ యూత్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి అడ్లూరి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సౌళ్ల భీమయ్య, బాదినేని రాజేందర్, సంగి ఆనంద్, షబ్బీర్, రఫీ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి బోనాల పాత్రలు అందజేత



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 10.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామం షీడల మల్లికార్జున స్వామిదేవాలయంలో మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుపబడే బోనాల జాతరకు ఉపయోగపడే వంట పాత్రలను గ్రామానికి చెందిన రామగిరి నందయ్య రమాదేవి దంపతులు మంగళవారం యాదవ సంఘ సభ్యులకు అందజేసి భక్తి చాటుకున్నారు .శివరాత్రి పర్వదినా నికి ముందుగా యాదవ సంఘం వారు ప్రతి యేటా మల్లికార్జున స్వామికి బోనాలు సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రమాదాల చెంత వెల్గటూర్ వార సంత



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 10.** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రతి బుధవారం రాష్ట్ర రహదారిని ఆను కొని జగిత్యాల వెళ్లే రోడ్డు మార్గం ఇరువైపులా జరిగే వార సంతవల్లప్రజలు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకు నే నాతుడే లేడు. వెల్గటూర్ నుండి జగిత్యాల వెళ్లే రహదారి నిత్యం పలు వాహనాల రాక పోకలతో రద్దీగా ఉంటుంది. అదే రోడ్డుకు ఇరువైపులా కూర గాయలు, వస్త్రవ్యాపారులు, పండ్ల వ్యాపారులతోపాటు పలు దుకాణాలు నిర్వహించడంవల్ల రోడ్డు ఇరుకుగా మారడం సంతకు సరుకుల కోసం వచ్చే జనం రోడ్డుపై తిరగడంతోపాటు అదేసంతనుండి బస్సు తోపాటు, టిప్పర్లు,లారీలు, కార్లు, ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేయడంతో సంతలో తిరిగే ప్రజలు నానా ఇబ్బందులు పడుతుండడం తో పాటు వాహన ప్రమాదాలకు తరుచుగా గురౌతున్న సంఘటనలున్నాయి. సంతలో తోపుడు బండ్ల వ్యాపారుల హంగామా, రోడ్డు సైడ్ స్థానిక వ్యాపారుల దుకాణాల షటర్లు, వీటిముందు రోడ్డుపైనే సంత వ్యాపారుల దుకాణాలు ప్రయాణికు ల, వాహనాల రద్దీ ఉండే రహదారిపై ఉండడం ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా ఈ రహదారి పై నిర్వహిస్తున్న వార సంతను వేరేచోటికి మార్చడంగాని, రోడ్డును ఇరువైపుల విస్తరించడం లాంటి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రజలు కోరుతున్నారు.

# ధర్మపురిని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేశాం

**-అభివృద్ధి కళ్లకు కన్పించకపోతే ఏమీ చేయలేము**
**-26 నెలల్లో మంత్రి అడ్లూరి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 10 :** ధర్మపురిని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేశామని, అభివృద్ధి కళ్లకు కన్పించకపోతే ఏమి చేయలేమని, 26 నెలల్లో మంత్రి అడ్లూరి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతలతో కలసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గాల్లో ధర్మపురి ఒకటని, ధర్మపురిని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా రూ.150 కోట్ల నిధులు వాపస్ వెళ్లాయని, మంత్రి అడ్లూరి అభివృద్ధిపై మాట్లాడకుండా అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 26 నెలలు గడుస్తుందని, ధర్మపురి పట్టణంలో, నియోజకవర్గంలోని 7 మండలాల్లో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల తీసుకవచ్చానని, పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, ఐటిఐ కళాశాల తీసుకవస్తానని చెబుతున్నా మంత్రి అడ్లూరి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. మంత్రి అడ్లూరి పరిస్తితి చూస్తుంటే చేస్తాం... చూస్తాం అనే తీరు కన్పిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మంత్రి అడ్లూరి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మంత్రి అడ్లూరికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, తనను విమర్శించడం కాదు అభివృద్ధి చేసి చూపించాలన్నారు. 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ప్రజలకు పారదర్శక పాలన అందించానని, బాధ్యతగా పని చేశానని, తన ఆస్తులపై మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి, గత వారం రోజులుగా తన ఆస్తులపై విచారణ చేయాలని కోరుతున్నా స్పందించడం లేదన్నారు. అసత్య ప్రచారాలు మానుకోని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రి అడ్లూరికి హితవు పలికారు.

# ఘనంగా దుర్గామాత మూడవ వార్షికోత్సవ వేడుకలు





**కన్నుల పండువగా అభిషేకం కుంకుమ పూజ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత మూడో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగింది, గ్రామ పురో హితు లు రాచర్ల హనుమాన్ల శర్మ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత అభిషేక కార్యక్రమం మహిళల చే కుంకుమ పూజ కార్యక్రమాలు కన్నుల పండుగ గా జరి గాయి, అనంతరం పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు, శ్రీ దుర్గా మాత ఆలయ కమిటీ వారు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ వారు సద్ది లక్ష్మారెడ్డి నంది కిషన్ రావుల లింగారెడ్డి రావుల మల్లారెడ్డి ముత్యంరెడ్డి దుంపేన రమేష్, మాద లక్ష్మినారాయణ బండారి బాల్రెడ్డి మెగి నర్సయ్య మెండే శ్రీనివాస్ యాదవ్ లు నిర్వహించారు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామి రెడ్డి, అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యనారాయణ స్వామి ఎల్లారెడి పేట సర్పంచ్ ఎలగందుల నర్సింలు ,ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల రాజిరెడ్డి , శ్రీ లక్ష్మి కేశవ పెరుమండ్ల స్వామి ఆలయ కమీటి అధ్యక్షులు పారిపల్లి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూడిద రాజేందర్,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల రాజిరెడ్డి,యువ లీడర్ లింగాల సందీప్, మిత్ర యూత్ అధ్యక్షులు స్వామి గౌడ్, తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు,

# కరపత్రం ఆవిష్కరించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.**
**తెలంగాణ కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 :** ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం అనే కరపత్రికను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి మంగళవారం గొల్లపల్లి వద్ద కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,విద్యుత్ సవరణ చట్టం 2025,విబి జీ- రాం జీ చట్టం, విత్తన సవరణ బిల్లు,ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీలు సంయుక్తంగా నిర్ణయించినందున కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఫెడరేషన్లు అసోసియేషన్ల ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్యక్రమ కరపత్రాన్ని ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో స్థానిక కార్మికులతో కలిసి ఆవిష్కరించుకోవడం జరిగిందని.ఈ సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని,సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరారు.

# జ్యోతిరావు పూలే విగ్రహంపై దాడి చేసిన వారిని శిక్షించాలి

## భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 10 :** కోనరావుపేట మండల సుద్దాల గ్రామంలో మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహం పై ఆర్ఎస్ఎస్ గుండాలు దాడి నిరసిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామచంద్రాపూరం మండలంలో తెల్లాపూర్ గ్రలో పూలే విగ్రహాన్ని తొలగించి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలు పోలీసుల సమక్షంలోనే జ్యోతిరావు పూలే విగ్రహం దాడి చేయడం సిగ్గు చేటు అని ఈ దాడి మహనీయుని విగ్రహంపై కాదు దేశంలోనీ ఎస్సి, ఎస్టీ బీసీ సమాజం పైనే దాడి జరిగిందిగా చూడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ గుండాలకు మహాత్మ జ్యోతిరావు పూలే ఎందుకు ఇంత ఓర్వలేని తనం అని అన్నారు... మహాత్మా జ్యోతిరావు పూలే గారు ఈ దేశం లో బ్రాహ్మనిజం నిర్మించిన అసమానతలపై పోరాటం చేయడం జరిగిందని అన్నారు .. స్త్రీలకు విద్య అందించడం , వితంతు వివాహాలు జరపడం,అంటరానితనాన్ని నిర్మూలించడం ,వంటి సమాజంలో ఉన్న ఆసమనతలపై సమానత్వం కోసం శ్రమిచడని అన్నారు ఇది ఓర్వలేకనే ఆర్ఆర్ఎస్ మతోన్మాదులు ఆయన విగ్రహాలపై దాడులు చేస్తున్నారు అని అన్నారు... అలాగే ఛత్రపతి శివాజీ మహారాజు ను తమవానిగా చెప్పుకుంటూ చరిత్ర వక్రీకరణ చేస్తున్నారు అని అన్నారు..అసలు ఆర్ఎస్ఎస్ సాంఘ్ వంటి వారు ఎప్పుడైనా శివాజీ జయంతులను చేశారో లేదో ఒక్కసారి తమ చరిత్ర ను తెలుసుకోవాలని అన్నారు...అసలు చత్రపతి శివాజీ మహారాజ్ గారి చరిత్ర మొట్టమొదటిసారిగా ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే గారు అని అన్నారు చత్రపతి శివాజీ మహారాజ్ మతానికి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని, అతను బ్రిటిష్ రాజ్యాన్ని నుండి మొఘల్ సామ్రాజ్యాన్ని నుండి తన రాజ్యాన్ని రక్షించేందుకు యుద్ధం చేసి విజయం సాధించింది తన రాజ్యాన్నికి పాలకుడు అయ్యాడని అన్నారు. ఆ రోజు అతనికి పట్టాభిషేకం చేయడానికి నిరాకరించిన బ్రాహ్మణులు ఈరోజు శివాజీ మా వాడు అని చెప్పు కోవటం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ గుండాలు మహనీయుల చరిత్ర తప్పుదోవ పట్టేలా చేస్తున్నా ప్రయత్నాలను ఆపకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజు ,శీను , అజయ్,కిరణ్ సన్నీ, రోషన్ , ప్రసన్న కుమార్, అనీల్ తదితరులు పాల్గొన్నారు....

# బీఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

**-మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్‌వే**

**-సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 10 :** పదేళ్ల పాటు అధికారంలో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. సర్వేలన్ని కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధమయ్యారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సంపూర్ణ మద్దతుతో సిరిసిల్ల లో మెజార్టీ మున్సిపల్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు

# భద్రతా ఏర్పాట్లు పూర్తి





**-ఎన్నికలు నిర్వహణకు 900 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు.**

**-ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు.**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 10 :** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించె ందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా కేంద్రంలోని బిఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులకు సంబంధించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలని, సిబ్బంది చేయవలసిన, చేయకూడాని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీల పరిధిలోని మొత్తం 136 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు, ఇందుకోసం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల కోసం 900 మంది పోలీస్ సిబ్బంది నియమించబడినట్లు పేర్కొన్నారు.పోలింగ్ సామాగ్రిని పటిష్ట ఎస్కార్ట్ పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు 45 రూట్లలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 4 గురు డీఎస్పీలతో స్పెషల్ సైక్రింగ్ ఫోర్స్, 11 మంది సీఐలతో స్ట్రైక్రింగ్ ఫోర్స్ టీమ్స్, అలాగే ఎస్ఐల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. పౌరుల! స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్, సిఐలు కరుణాకర్, సుధాకర్, రవి, రామ్ నరసింహారెడ్డి, ఆర్ఎ వేణు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ బ్యాంకు నిబంధనల ప్రకారం పాటించాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 10 :** ఆర్బిఐ బ్యాంకు నిబంధనల ప్రకారం పాటించాల్సిన నియమాలను బ్యాంకు సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు మంగళవారం జరిగింది, ఇట్టి సదస్సులో ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రమాద బీమా బ్యాంకింగ్ వారు కల్పించే పెన్షన్ విధానం జు ఖ్‌జ మరియు తదితర అంశాల గురించి వివరించి చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి- శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ అధికారులు మరియు యూనియన్ బ్యాంక్ మేనేజర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డికి వేములవాడ రాజన్న మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 10 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి రావాలని మంగళవారం ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు మంగళవారం అందజేశారు.

# మల్లారెడ్డిపల్లి వాసికి విద్యారత్న అవార్డు



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 10:** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన (ప్రవేట్ టీచర్) హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరే శ్రీనివాస్ ఫిబ్రవరి 8 తేదీన రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ సర్వీసెస్ అవార్డుల్లో భాగంగా సమాజానికి అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి విద్యారత్న అవార్డు అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పేద బడుగు బలహీన వర్గాలకు హక్కులపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యాయ గ్రామస్తులు అభినందించారు.

# శత్రుదుర్భేద్యమైన కోటగా “26 వ వార్డు”

**-80 శాతం ఓట్లు కారు గుర్తుకే**
**-నాలుగోసారి కూడా విజయం కేశిరెడ్డి లావణ్యదేనా?**
**-ఇంటెలిజెన్స్ నివేదికలోనూ.. కారు విజయం**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్, ఫిబ్రవరి 10 :** హుజురాబాద్ మున్సిపాలిటీ 26 వ వార్డులో విభిన్న రాజకీయ వాతావరణం కనిపిస్తోంది. మెజారిటీ వార్డుల్లో త్రిముఖ పోటీ జరుగుతుండగా 26వ వార్డులో మాత్రం ఏకపక్షంగా ఉంది. ఇక్కడ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా కేశిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి నాలుగోసారి బరిలో ఉన్నారు. గతంలో మూడు సార్లు ఎన్నికై వార్డు అభివృద్ధికి కృషి చేసారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తున్నారు. ప్రతినిత్యం ప్రజలతో సంబంధాలు కొనసాగించడం వలన ఇక్కడ పోటీ ఏకపక్షంగా మారుతోంది. అన్ని వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్యం సమర్థవంతంగా ఈ వార్డులో నిర్వహిస్తున్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నాం అనే విధంగా లావణ్య నర్సింహా రెడ్డి పనిచేస్తున్నారు. ఎలాంటి గర్వం లేకుండా అందరితోనూ కలుపుగోలుగా, స్నేహ పూర్వకంగా ఉండడం వారి విజయానికి కారణమవు తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా వీరి మాటను అధికారులు వింటారు.. ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా పనులు వెనువెంటనే జరుగుతాయి.. ఎలాంటి ఇబ్బంది ఉండదు.. పని పూర్తయ్యేదాకా వెంట ఉంటారు.. భరోసా ఇస్తారు... అనే ధీమా ఓటర్లలో ఉంది. ఒకవేళ కొత్తవారిని ఎన్నికంటే.. వారి మాటను ఎవరు వినకపోగా.. పనులు కావు.. అనవసరంగా ఇబ్బంది పడతాం అనే భావన ఓటర్లలో ఉంది. పదిహేనేళ్ల క్రితం ఈ వార్డులో అన్ని సమస్యలే ఉండేవి. ఎక్కడ చుసినా రోడ్లపై మురుగునీరు, దుర్వాసన కనిపించేవి. లావణ్య నర్సింహా రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యలను పరిష్కరించుకుంటూ వచ్చారు. 26 వార్డును హుజురాబాద్లోని ఆదర్శ వార్డుగా నిలిపారు. ఇంటెలిజెన్స్ నివేదికలోనూ 80 శాతం ఓట్ల తో బి ఆర్ ఎస్ అభ్యర్థి కేశిరెడ్డి లావణ్య విజయం సాధిస్తారని చెప్పినట్లు తెలుస్తోంది. అన్ని సర్వేల్లోనూ.. 26 విజయం లావణ్యదే అని వెల్లడవుతోంది. గత వారం రోజులుగా లావణ్య తన ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసారు. సూపర్ బజార్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రోడ్ షో నిర్వహించి లావణ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. కారు గుర్తుకు, కేశిరెడ్డి లావణ్యకు పెట్టని కోటలా, శత్రు దుర్భేద్యమైన కోటలా 26 వ వార్డు ఉండడంతోపాటు ఇక్కడ కారు గుర్తు విజయం ఖాయమన్న సంకేతాలు బలంగా ప్రజల్లోకి వెళ్లాయి.

# ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : డీసీపీ బి. రామ్ రెడ్డి





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 10.:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జరగబోయే ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. గోదావరిఖని లోని రెడ్డి భవన్ లో ఎన్నికల విధులకు హాజరైన అధికారులకు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ, ఎన్నికల కమిషన్ కు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూమ్స్ కి చేరె వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ ఎవ్వరినీ రానివ్వకూడదని పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా సంఘటన జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి తెలియజేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశం లో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ నక్క ప్రసాద్ రావు, లింగ మూర్తి, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు,, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు వినతిపత్రం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 10:** ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యం లో కమాన్ పూర్ మండల కేంద్రంలో సమాజనికి ఆదర్శప్రాయుడు, వీర యోధుడు,హిందూ ధర్మ రక్షకుడు, హిందూ సామ్రాజ్యాధినేత శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. తద్వారా భావితరాలకు వారి యొక్క గొప్పతనాన్ని మరియు స్ఫూర్తి అందించాలని ముఖ్య ఉద్దేశం తో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం పెట్టదలచాము. ఇందులో భాగంగా ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ కి, మరియు పంచాయతీ కార్యదర్శి మరియు ఎంపీడీవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపల్లి శ్రీనివాస్ , అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్, యువసేన నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పిక్ బాల్‌కు ఎంపికైన మాడ శ్రీరామ్



**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఫిబ్రవరి 10:** హనుమకొండలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో నిర్వహించిన సీఎం కప్ సెకండ్ ఎడిషన్ జిల్లాస్థాయి పిక్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాడ శ్రీరామ్ మంగళవారం రాష్ట్ర స్థాయి పిక్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హనుమకొండ జిల్లా క్రీడల శాఖ యూత్ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పట్టుదలతో ఎంపికైన మాడ శ్రీరామ్ ను పలువురు అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా పేరును నిలబెట్టాలని పలువురు శ్రీరామ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పిక్ బాల్ జిల్లా ఇన్చార్జి సోనీ, క్రీడల శాఖ అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 10 :** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం మెట్పల్లి, కోరుట్ల మరియు జగిత్యాల పట్టణాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బాధ్యతల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్స్, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని, ఎన్నికల సిబ్బంది కి ఏర్పాటు చేసిన భోజనాలను స్వయంగా పరిశీలించారు. వంట, భోజనాల ప్రదేశంలో పరిశుభ్రత పాటించాలని, రుచికరమైన వంటలు ఎన్నికల సిబ్బందికి అందించాలని ఆదేశించారు. భోజనాల అనంతరం ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామాగ్రి తో ఏర్పాటు చేసిన బస్సుల్లో సమయానికి చేరుకోవాలని, అధికారులు ఏర్పాటు చేసిన చోటనే బసళి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 5 మున్సిపాలిటీలైన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల, మెట్పల్లి లలో మొత్తం 136 వార్డులుండగా, 2,31,627 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకోసం మొత్తం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 455 మంది పోలింగ్ అధికారులు, 455 మంది సహాయ అధికారులు, 1637 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి విధులు కేటాయించామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని పోలింగ్ సరళిని కలెక్టరేట్ నుంచి నేరుగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 24 గంటలపాటు టోల్ ఫ్రీ 96662 34383 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డైరీ ఆవిష్కరించిన ఎన్పిడిసిఎల్ ఎస్ఇ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ( పెద్దపల్లి)** ఫిబ్రవరి 10. పెద్దపల్లి జిల్లా ఎన్ పి డి సి ఎల్ .ఎస్ ఇ గంగాధర్ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం 202/2010 నూతన 2026 డైరీ ని మంగళవారం పెద్దపల్లి ఎస్ ఈ కార్యాలయంలో ఆవిష్కరించారు. మొదటి డైరీ ని విద్యుత్ ఉద్యోగులకు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యూనియన్ల పరంగా ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఎన్పిడిసిఎల్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పసుల రామస్వామి, (ఏ డి ఈ) కంపెనీ కార్యదర్శి ఆరేపల్లి శ్రీనివాస్ (ఏ ఈ) సర్కిల్ అధ్యక్షుడు కే సంపత్ (సబ్ ఇంజనీర్) కార్యదర్శి సిరి పల్లి కృష్ణ (ఎస్ ఎల్ ఐ) వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె సదానందం, డి వై ఎస్ ఆర్ స్వామి, కుమారస్వామి, మేకల నాగరాజు, మహంకాళి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ధరమ్ సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కేసులు తప్పవు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 10 :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా,స్వేచ్ఛాయుత వాతావర ణంలో తమ ఓటు హక్కును వినియోగిం చుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతి యుత వాతావరణంలో జరిగేందకు చెక్‌పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేం దుకు అక్రమ మద్యం కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఓటర్లను ప్రలోభా లకు గురి చేసే వారిపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. సోమవారం 5 గంటలకు ఎన్ని కల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్క చ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు.ప్రచారానికి బయటి నుంచి వచ్చిన వ్యక్తులు సోమవారం సాయంత్రం ఐదు గంటలలోపు సిరిసిల్ల మున్సిపల్ పరిధిని ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా ఆదేశిస్తున్నాం. సిరిసిల్ల ఓటర్లు ఉత్సాహంగా ముందు గానే పోలింగ్ స్టేషన్ చేరుకొని వాళ్ళ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం.

## 39 వ వార్డు అభ్యర్థి చిటికెన విజయ భర్త సత్తయ్య గుండెపోటుతో అస్వస్థత



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 :** సిరిసిల్ల మున్సిపాలిటీలోని 39 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిటికెన విజయ భర్త సత్తయ్య గుండెపోటుతో అస్వస్థత గురి కాగా పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మంగళవారం తరలించారు.. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆసుపత్రి కి వెళ్లి సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతున్నారు. బుధవారం మున్సిపాలిటీకి ఎన్నికలు జరుగుతుండడంతో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభ్యర్థి విజయ అందోళనకు గురిఅవు తున్నారు

# ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి






**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి**
**-మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) ఫిబ్రవరి-10:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .మంగళ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రి బ్యూషన్ సెంటర్ , మంథనిలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రామగుండం లోని సరస్వతి శిశు మందిర్, లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానా బాద్ మున్సిపాలిటీలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలలో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపా రు.

రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతం గా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్,మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనో హర్, సంబంధిత తదితరులు పాల్గొన్నారు .

# స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం








**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ( గోదావరిఖని) :** ఫిబ్రవరి 10.పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛగా, నిష్పక్షపా తంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్ మరియు మంచిర్యాల జోన్‌లలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పెద్దపల్లి జోన్ పరిధిలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు ఉన్నాయి అని తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 డివిజన్లు మున్సిపాలిటీలలో మొత్తం 64 వార్డులు పోలింగ్ కేంద్రాలు:407 పోలింగ్ లొకేషన్లు:126 ఏర్పాటు చేయడం అని పేర్కొన్నారు. మంచిర్యాల జోన్ పరిధి: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలు ఉన్నాయి అని తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 డివిజన్లు మొత్తం వార్డులు: 89 పోలింగ్ కేంద్రాలు:444పోలింగ్ లొకేషన్లు:128 ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు.మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం పోలింగ్ కేంద్రాలు:851 సాధారణ పోలింగ్ కేంద్రాలు:513 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు:338 ఉన్నాయని తెలిపారు. భద్రతా చర్యలు:ఎన్నికల ముందు రోజు,ఎన్నికల రోజు మరియు ఫలితాల అనంతరం ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పెద్దపల్లి జోన్ పరిధిలో 5 ప్రాంతాల్లో, మంచిర్యాల జోన్ పరిధిలో 4 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద 24/7 నిఘా కొనసాగిస్తూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా చేపట్టిన చర్యలు (అమల్లోకి వచ్చిన నాటి నుంచి):1. నగదు :2 కేసులు ₹2,58,000/- సీజ్ 2. లిక్కర్ :105 కేసులు 787.85 లీటర్లు సీజ్ విలువ:₹5,88,827.50/-3. గంజాయి :4 కేసులు 2,100 గ్రాములు సీజ్,విలువ:₹1,06,250/-4. పిడిఎస్ బియ్యం :3 కేసులు 3.5 క్వింటాళ్లు సీజ్ విలువ:₹8,750/- మొత్తం సీజ్ విలువ:₹9,58,827.50/-అని పేర్కొన్నారు.మొత్తం 135 కేసుల్లో 282 మందిని బైండోవర్ చేయడం జరిగింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి కేసులు నమోదు చేయడం జరిగింది. గన్ లైసెన్స్ కలిగిన 21 మంది తమ ఆయుధాలను డిపాజిట్ చేయగా, 1 లైసెన్స్ ట్రాన్స్‌ఫర్ చేయబడింది. 47 గన్ లైసెన్సులు బ్యాంకులకు సంబంధించినవిగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భద్రతా బలగాలు:డీసీపీలు: 02 అడిషనల్ డీసీపీ. 1ఏసీపీలు: 07సీఐలు: 28 ఎన్ఐలు: 86ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లకానిస్టేబుళ్లు: 596 హోంగార్డులు:195 ఆర్మ్డ్ సిబ్బంది:122 క్యూఆర్టి టీమ్స్:95 రూట్ మొబైల్ పార్టీలు:69 ఇతర సిబ్బంది:సుమారు 298మొత్తం సుమారు 1,500 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృత పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు. కంట్రోల్ రూమ్,క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలు, బెదిరింపులు, దాడులు, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ,ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు





**-పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.**
**-స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.**
**-ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 బి.ఎన్.ఎస్ఎస్ (144 సెక్షన్ అమలు)**
**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 :** సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునెల, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.మంగళవారం సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఎస్పీ గితే వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచాలరి, ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సమ్మెకు దూరంగా ఉండండి : జియంలు



**కమాన్‌పూర్, చురకలు న్యూస్:** ఈ నెల 12 న కొన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజరు సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు కోరారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 12 న సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల అధిపతులతో మంగళ వారం జిఎం కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి ఉద్యోగులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కావని అన్నారు. దీనిపై సంబంధిత ఉద్యోగులకు అవగాహన కల్పించి సమ్మెకు దూరంగా ఉండాలని తెలియజేయాలన్నారు. సింగరేణి సంస్థ పరిధిలో సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకొనే అవకాశం ఉన్నందున సమ్మెకు దూరంగా ఉండాలని ఉద్యోగులను కోరారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, సమ్మెలో పాల్గొనడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా, ఉద్యోగులు కూడా వేతనాలు కోల్పోయి నష్టపోతారని అన్నారు. కావున ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి.వి. సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీవిశ్వేశ్వర రావు, మురళీ కృష్ణ, సుదర్శనం, రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, ఉదయ్ భాస్కర్, సి.జె.సురేఖ, కళ్యాణ చక్రవర్తి, షబ్బిరుద్దీన్, పాపయ్య, రాజేశ్వరి, వివిధ గనుల అధికారులు, సంక్షేమాధికారులు, పాల్గొన్నారు.

## బాధితులకు ఆపన్న హస్తం


# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 10.:** బాధితులకు ఆపన్న హస్తం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ అని సూర్యాపేట జిల్లా పెనపహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో బాధితురాలు వెంకటమ్మకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వరంగల్ జోన్ డీజీఎం గంగుల సతీష్ కుమార్ అన్నారు. బాధితురాలికి డి ఎం.రాజబోయిన భరత్ కుమార్ డీవో అను బందెల భరత్ కుమార్జ్యోతి బాధితురాలికి చెక్కును అందజేశారు. పినపహాడ్ మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో రైతు దొంత గాని నాగయ్య 2025 జులై 10వ తేదీన విద్యుత్ షాక్ తో మరణించాడు. ఈ నేపథ్యంలో మరణించక ముందు నాగయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా లో రూ 21.803 లు ప్రీమియం చెల్లించి పాలసీదారునిగా చేరాడు.. నామిని గా ఉన్న నాగయ్య భార్య దొ0తగాని వెంకటమ్మ కు మంగళవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పథకం నుంచి డి జీ ఎం.. సతీష్ . డి యం..భరత్ కుమార్. చేతుల మీదుగా 11 లక్షల 48 వేల 878 రూపాయల చెక్కును ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... లైఫ్ ఇన్సూరెన్స్ తో తమ జోనోపాదులు మెరుగుపరచుకోవచ్చునని వారు తెలిపారు. ప్రతి కుటుంబంలో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేరి కుటుంబ సభ్యులకు దోహదపడతారని వారు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకో...తెలంగాణ ...అను.పోస్టర్ ను ఆవిష్కరించారు. పదవ తరగతి చదువు లో ఉత్తమ ఫలితాలు సాధించే పేద విద్యార్థులకు రాష్ట్ర.జిల్లా. మండల స్థాయిలో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు వారు . పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ సిబ్బంది. దొంత గాని జ్యోతి. డెవలప్మెంట్ ఆఫీసర్స్ శ్రీను.రాజు. కృష్ణారావు. చందు. కిషోర్. ప్రశాంత్. రాము. సుధాకర్. సురేందర్. సేల్స్ ఆఫీసర్స్ మరియు కీర్తిశేషులు నాగయ్య. కుటుంబ సభ్యులు వెంకటమ్మ. నరేష్. శ్రావణి. గ్రామ మాజీ ఉపసర్పంచ్ పుల్లెంల పాపయ్య వివిధ పార్టీల నాయకులు దొ0త గాని నాగయ్య. వీరబోయిన సైదులు. మామిడి నాగయ్య. దొంతగాని సైదులు. శ్రీనివాస్. రాంబాబు. రవి. ప్రసాద్. వైకుంఠాచారి. గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధుర జ్ఞాపకాలను మిగిల్చిన అల్ఫోర్స్ ఇ- టెక్నో విద్యార్థుల వీడ్కోలు





**చురకలు విలేఖరి, కరీంనగర్, ఫిబ్రవరి, 10:** విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమగ్రంగా సాధన చేగ్సి ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల యొక్క కీర్తి ప్రతిష్టలను రెట్టింపు చేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు కరీంనగర్ శివారులో గల ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాతకు పూజ ఆచరించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. లిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పాటించడమే కాకుండా అమలుపరచాలని తద్వారా వారికి ప్రత్యేకమైన గుర్తింపు రావడమే కాకుండా ఉపాధ్యాయులు సైతం అన్ని వేళల్లో సహాయ సహకారాలు అందిస్తారని మరియు పలు విషయాలలో నిపుణులుగా తయారుచేస్తారని వారు చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని మరియు ఆ ప్రోత్సాహంతో వారు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను చాలా సులభంగా చేదించగలుగుతారని అభిప్రాయం ✓డ్డారు. లి రానున్నటువంటి 10వ తరగతి పరీక్షల్లో జాతీయస్థాయిలో ప్రతిభను చాటి అత్యుత్తమ మార్కులను సాధించాలని వారు ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేటువంటి ఈ పరీక్షల్లో ప్రతిభ చాటిన వారికి చాలా అవకాశాలు ఉంటాయని మరియు ఉపకార వేతనాలను సైతం మ పొంద వచ్చని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు, నాటికలు, ముఖ్యంగా బడిపంతులు - గొప్ప పంతులు నాటిక అత్యంతం ఆకట్టుకున్నది. ప్రధానంగా విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో స్థిరపడేందుకు ప్రోత్సాహం అందిస్తున్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారిని 10వ తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.అన్ని విషయాలలో ఉత్సాహపరుస్తూ చదువులో రాణింప చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



